www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 22 (కాంప్లిమెంటరీ కాపీ) | బుధవారం | 01.05.2024



# మళ్లీ మోడీ వస్తే
# రిజర్వేషన్లు రద్దే..!


- మత విద్వేషాలతో జనాన్ని రెచ్చగొడుతున్నరు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నరు
- ఓటుతోనే రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి
- తెలంగాణ పౌరుషాన్ని చూపించాలి
- కావ్యను 2 లక్షల మెజార్టీతో గెలించాలి
- రేగొండ జనజాతరలో సీఎం రేవంత్‌రెడ్డి



**భూపాలపల్లి, మన చౌరాస్తా ప్రతినిధి :** ‘నరేంద్ర మోడీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ పదేళ్లుగా కాలం గడుతున్నడు.. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నండు.. ఈసారి అధికారం వస్తే రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయం..’ అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన మంగళవారం జరిగిన కాంగ్రెస్ జనజాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకోవాలన్నారు. ఎందరో నాయకులు పుట్టిన జిల్లా వరంగల్ ఉమ్మడి జిల్లా అని ప్రొఫెసర్ జయశంకర్ సార్ పుట్టిన గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడవకముందే కేసీఆర్ బస్సు యాత్ర అని మొదలుపెట్టి ప్రజలను మళ్లీ మోసం చేయడానికి బయలుదేరాడన్నారు. కేసీఆర్ మోసపూరిత మాటలు నమ్మి ఆ పార్టీకి ఓటు వేయవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఆర్ ఐఎంటీ గిరిజన యూనివర్సిటీలు ఎక్కడ ఇవ్వలేదని, పేరుకే గొక్కులు చెప్పుకుంటూ లోకసభ ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. వరంగల్ ఔటర్



రింగ్ రోడ్డు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి పొత్తు పెట్టుకున్నాయని ఆరోపించారు. అందుకే అరూరి రమేశ్‌ను బీజేపీలోకి పంపించి ఎంపీగా గెలిపించి మోడీకి ఇద్దామని కేసీఆర్ చూస్తున్నాడన్నారు. ఆ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ లోకసభ ఎన్నికల్లో గుజరాత్ పెత్తనమా.. తెలంగాణ పౌరుషమా తెల్చుకుందామని సవాల్ విసిరారు. ఇప్పటి వరకు జరిగింది సెమీ ఫైనల్ ఆటలు మాత్రమేనని.. ఫైనల్ మ్యాచ్‌లో కాంగ్రెస్ పార్టీ 400 సీట్లు గెలుచుకుని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనకొండ అరూరి రమేశ్ తగిన బుద్ధి చెప్పి.. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డాక్టర్ కడియం కావ్యను 2 లక్షల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సభలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



పదిలో జనగామ

## 4వ స్థానం

2

- అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా



సోషల్ మీడియా

## శక్తివంతమైంది

3

- మాజీ మంత్రి దయాకర్‌రావు



ప్రజలు నిర్భయంగా

## ఓటు వేయాలి

3

- రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్

General News



# ‘పది’లో జనగామ ఫోర్త్ ప్లేస్..

- మొదటి సారి రికార్డు స్థాయి రిజల్ట్స్
- 98.16 శాతం మంది ఉత్తీర్ణత
- విద్యాశాఖ అధికారులను అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :**

పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ జిల్లా 98.16 శాతంతో రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచింది. హనుమకొండ 95.99 శాతంతో పదో స్థానం ఉండగా, మహబూబాబాద్ 94.62 శాతంతో 12వ స్థానం, ములుగు 94.45 శాతంతో 13వ స్థానం, భూపాలపల్లి 92.96 శాతంతో 16వ స్థానం, వరంగల్ 92.20 శాతంతో 22వ స్థానంలో నిలిచింది. జనగామ జిల్లా వ్యాప్తంగా 6,692 మంది పరీక్షలకు హాజరు కాగా 6,569 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఇందులో బాలురు 3,076 మంది, బాలికలు 3,493 మంది ఉన్నారు. జిల్లాలోని 182 స్కూళ్లలో 108 స్కూళ్లు ఈసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. 133 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా ఇందులో 101 మంది ప్రైవేటు, 32 మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వారు ఉన్నారు. గతేడాది 91.90 ఉత్తీర్ణత శాతం నమోదు ఈసారి 98.16 ఉత్తీర్ణత సాధించడంపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో రాముతో విద్యాశాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు.

## పది ఫలితాల్లో ఆదర్శం

బచ్చన్నపేట, మన చౌరాస్తా : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని అన్ని పాఠశాలకు తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆదర్శంగా నిలిచి ఉత్తమ ఫలితాలను సాధించింది. 2023-24 విద్యా సంవత్సరంగాను తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. 96 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాల చెందిన ఎం.వరుణ్ 9.8 జిపిఏ సాధించి పాఠశాల టాప్‌గా నిలువడితో పాటు మండల టాపర్‌గా నిలిచాడు. ఆదర్శ పాఠశాలలో జీ సమీరా, డి. నిహారిక (9.5 జిపిఏ), ఎన్.హారిక, జి .శ్రీవాణి, కె.సుమశ్రీ (9.3జిపిఏ), ఎస్.వర్షిని, టి.హరిని ఎన్.అఖిల, జి .సౌమ్య, సిహెచ్.హరిత బి .భగభంద్ర, ఎస్.కార్తీకేయా (9.2 జిపిఏ), బి.భరణి, భి.సిమ్రాన్, జె.శ్రీజ (9.0 జిపిఏ ) సాదించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన స్టూడెంట్లను పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి అభినందించారు.




# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ‘జంగిటి’



బచ్చన్నపేట, మన చౌరాస్తా : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి జంగిటి విద్యానాథ్ అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాగిశెట్టి కిషన్ భార్య ఇటీవల మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డితో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జంగిటి విద్యానాథ్ ఆర్థిక సహాయం అందించారు. అనంతరం జనగామలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళుతుండగా బైక్ పై నుంచి పడి గాయాల పాలైన పార్టీ కార్యకర్త కర్రె రవిని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, మాసపేట రవీందర్ రెడ్డి, వేముల వెంకట్ గౌడ్, గంగరబోయిన మహెందర్, సందెల రాములు, దిడ్డిగ రమేష్, జార్జీ పాల్గొన్నారు.



# కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- మాదిగ సామాజిక వర్గం కడియం వెంటే..
- ఇన్నాళ్లు కడియం కులం గుర్తుకు రాలేదా ?

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆ పార్టీ దళిత నాయకులు స్పష్టం చేశారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కనకం రమేష్, డిసిసి చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, చింత భాస్కర్, జాకబ్, తాటికొండ వినయ్, జోసెఫ్, నక్క పాపయ్య, భూషణ్ తదితరులు మాట్లాడుతూ కడియం శ్రీహరి టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు గుర్తుకురాని ఆయన కులం మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు నేడు గుర్తొచ్చింది అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ గా మారిన రాజయ్య మచ్చలేని నాయకుడు శ్రీహరిని విమర్శించడం సరికాదన్నారు. నిన్న మొన్నటిదాకా స్తబ్దతగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రాజకీయ లబ్ధి కోసం కడియం శ్రీహరి పై చిందులు తొక్కడం, వ్యక్తిగత విమర్శలు చేయడం రాజయ్య అవివేకానికి నిదర్శనం అన్నారు. కడియం శ్రీహరి చలువతో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కు బీజం పడ్డ విషయాన్ని మంద కృష్ణ మాదిగ విస్మరించి శ్రీహరిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. మాదిగ సామాజిక వర్గం కడియం శ్రీహరి వెంటే ఉందని మే 13న జరిగే ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్యం భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారన్నారు. రాజకీయ లబ్ధి, అవకాశవాద విమర్శలు చేసే మాజీ ఎమ్మెల్యే రాజయ్య, మందకృష్ణ మాదిగలు కడియం కుటుంబంపై విమర్శలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో గట్టు చేరాలు, కుందూరు వెంకటరెడ్డి, గాండ్ల మల్లికార్జున్, దుబాయ్ ఎల్లయ్య, కుందూరు జ్యోతి, నారగోని పద్మ తదితరులు పాల్గొన్నారు.



# బాలుడికి ‘కాసాని’ ఆర్థిక సాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న రాపోలు నందగోపాల్ అనే బాలుడికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసాని బొందయ్య రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రాపోలు సదానందం రమాదేవిల కుమారుడు రాపోలు నందగోపాల్ (8) గత కొద్ది కాలంగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కాసాని బొందయ్య బాలుడికి ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్ పూర్ బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జి నాగరబోయిన శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి, గుర్రం యాదగిరి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, బైక్ కానీ రాజు, కోతి బిక్షపతి, మహంకాళి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

Local News




# క్రీస్తు జ్యోతిలో ఎన్ఎస్‌యూఐ 'చాత్ర పంచాయత్'

**జనగామ, మన చౌరాస్తా :** ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, రాష్ట్ర ఇంచార్జి మహమ్మద్ ఫహాద్, ప్రతిక్ సింగ్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో జనగామలోని క్రీస్తు జ్యోతి కళాశాల ఆవరణలో మహబత్ కి దుకాన్, చాత్ర పంచయాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా ఇంచార్జి రాహుల్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశానికి జరిగిన నష్టాలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేకపోవడం తదితర అంశాలని స్టూడెంట్లకు వివరించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే విద్యార్థి, నిరుద్యోగుల కు దేశ ప్రజలకు ఏం చేస్తారనే అంశాలను కూడా తెలియ జేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ముఖ్య నాయకులు, స్టూడెంట్లు పాల్గొన్నారు.

# కడియం కావ్యను గెలిపించుకోవాలి

**– మండల పార్టీ అధ్యక్షుడు సురేష్**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను గెలిపించుకోవాలని అందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ గ్రామ శాఖలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి, నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలో మండల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సురేష్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పొట్లపల్లి శ్రీధర్ రావు, మామిడాల లింగారెడ్డి, పుట్ట రవి కిరణ్ రెడ్డి, రూప్ల నాయక్, మామిడాల యాదవ రెడ్డి, మారబోయిన ఎల్లయ్య, బుచ్చిరెడ్డి, కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, తౌటి సునీల్, మోహన్ నాయక్ తదిత రులు పాల్గొన్నారు.





'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



# సోషల్ మీడియా ఎంతో శక్తివంతమైంది

■ **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**తొర్రూరు, మన చౌరాస్తా :** నేటి డిజిటల్ యుగంలో మీడియా కంటే శక్తివంతమైనది సోషల్ మీడియా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్, సోషల్ మీడియా, విద్యార్థి విభాగం విస్తృత సాయి సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ వై.సతీష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. మానవ ఆవిష్కరణల్లో అత్యంత ప్రభావ వంతమైన ఆవిష్కరణ స్మార్ట్ ఫోన్ అని తెలిపారు.నేటి డిజిటల్ యుగంలో మీడియా కంటే శక్తివం తమైనది సోషల్ మీడియా అని ఎర్రబెల్లి అన్నారు. మీడియా చేరుకోలేని ప్రాంతాల్లో సైతం సోషల్ మీడియా చేరుకోగల్గుతుందని అన్నారు. మన ప్రభుత్వ హయంలో, మనం చేసిన మంచి పనులు ఇంకా ఎక్కువగా ప్ర జల్లోకి తీసుకెళ్ళాలి,ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను మరింత పదునుగా, చురుకుగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని ఎర్రబెల్లి అన్నారు. ఇందుకు మన మందరం కలసికట్టుగా పనిచేయటం అవసరమని, బీజేపీ కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలకు సరైన సమాధానం ఇవ్వాలి, లేకపోతే అమాయక ప్రజలు నమ్మే అవకాశం ఉంది, అందుకు అనుగుణంగా ప్రతి పోస్ట్ లో కామెంట్ చేయండన్నారు . వాళ్ళ ఆరోపణలను తిప్పి కొట్టండి అని ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలుపించాలి అని పిలుపునిచ్చారు.



# ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

■ **రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ని ర్భయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలని ఎటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక ఏర్పాటు చేశారని రఘు నాథపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో ఎస్సై నరేష్ యాదవ్ తో కలిసి పోలీసులు, సీఆర్పిఎఫ్ జవాన్ల తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించా రు. కంచనపల్లి గాంధీ విగ్రహం నుంచి కంచనపల్లి గ్రామ చివరి వరకు ర్యాలీ సాగింది. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి గ్రామంలో పోలీసు బలగాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని ఆయన వివరించారు.




# లక్నో ఖాతాలో 6వ విక్టరీ

- నాలుగు వికెట్ల తేడాతో గెలుపు
- బ్యాటింగ్‌లో విఫలమైన ముంబై
- 144 పరుగులతో పేలవ బ్యాటింగ్
- లక్నో ముందు ఈజీ టార్గెట్
- చెలరేగిన మార్కస్ స్టాయినీస్

**శనార్తి తెలంగాణ, క్రీడావిభాగం :** ఐపీఎల్ 2024 సీజన్15 లో భాగంగా మంగళవారం లక్నోలోని వాజ్ పేయి స్టేడియంలో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ (4) ఆదిలోనే అవుటయ్యాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ 32, సూర్యకుమార్ యాదవ్ 10, తిలక్ వర్మ 7 పరుగులు చేశారు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆడిన తొలి బంతికే డకౌట్ అయ్యాడు. ముంబై ఇన్నింగ్స్ లో నేహాల్ వధేరా చేసిన 46 పరుగులే అత్యధికం. చివర్లో టిమ్ డేవిడ్ (18 బంతుల్లో 35 నాటౌట్) దూకుడుగా ఆడడంతో ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. దీంతో ఈ ఐపీఎల్ సీజన్ లో ముంబై ఇండియన్స్ బ్యాట్స్ మెన్ వైఫల్యం కొనసాగుతోంది. లక్నో బౌలర్లలో మొహిసిన్ ఖాన్ 2, మార్కస్ స్టాయినీస్ 1, నవీనుల్ హక్ 1, మయాంక్ యాదవ్ 1, రవి బిష్ణోయ్ 1 వికెట్ తీశారు.

అనంతరం 145 పరుగులతో లక్ష్య ఛేదనకు దిగిన లక్నో.. 19.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి టార్గెట్ పూర్తి చేసి ఈ ఐపీఎల్ సీజన్ లో ఆరో విజయాని తన ఖాతాలో వేసుకొంది. మార్కస్ స్టాయినీస్ చెలరేగి ఆడడంతో లక్నో విజయం ఈజీ అయింది. మార్కస్ స్టాయినిస్ (62: 45 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్ లు) అర్ధశతకంతో చెలరేగాడు. కెప్టెన్ కెఎల్ రాహుల్ (28: 22 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్), దీపక్ హుడా (18: 18 బంతుల్లో), పూరన్ (14*) పరుగులు చేశారు. మంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య రెండు వికెట్లు తీయగా, తుషారా, కొయిట్జీ, నబీ ఒక్కో వికెట్ తీశారు.